క్లుప్తంగా

తెలుగును కొనసాగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న డిగ్రీ తెలుగు అధ్యాపకుల బృందం

తిరుపతి సిటీ: డిగ్రీ కోర్సులో తెలుగు సబ్జెక్టును కొనసాగించేలా ప్రభుత్వం సహకరించాలని డిగ్రీ కళాశాలల అధ్యాపక బృందం విన్నవించారు. ఈ మేరకు శనివారం జాతీయ సంస్కృత వర్సిటీకి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై మాజీ ఉపరాష్ట్రపతి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు వారు తెలిపారు.

భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి, కురుబలు

తిరుపతి కల్చరల్: తిరుమల శ్రీవారి పరమ భక్తుడైన భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకై ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలోని కూడలిలో శనివారం భూమిపూజ నిర్వహించారు. కురబ కుల సంఘం నేతల వినతి మేరకు విగ్రహ స్థాపనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విగ్రహ సాధన కమిటీ సభ్యుడు, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు, తిరుమల, తిరుపతి కురుబ సంఘం అధ్యక్షుడు రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఉన్నత విద్యపై కూటమి సర్కారు నిర్లక్ష్యం



చెంగల్ రెడ్డి

చంద్రగిరి: ఉన్నత విద్యను చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చేందుకు చదువుకుంటున్న విద్యార్థుల లక్ష్యానికి కూటమి సర్కారు కళ్లెం వేస్తోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను కూటమి సర్కారు చెల్లించకుండా అలసత్వం వహిస్తోందన్నారు.

భానుప్రకాష్‌రెడ్డికి ఎందుకు ఉలికిపాటు ?



మాట్లాడుతున్న రవిచంద్రారెడ్డి

తిరుపతి మంగళం : భక్తి ముసుగులో వ్యాపారం చేసుకునే టీటీడీ పాలకమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి నీతులు మాట్లాడడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వైఎస్సార్‌సీపీ తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి మండిపడ్డారు. తిరుపతి పద్మావతిపురంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. టీటీడీ గోశాలలో వందలాది ఆవులు మృత్యువాత పడ్డాయని టీటీడీ పాలక మండలి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆధారాలతో సహా బయటపెడితే, భానుప్రకాశ్‌రెడ్డికి ఎందుకు అంత ఉలికిపాటు అని ప్రశ్నించారు. గోశాలలో జరిగిన ఘోరాలను దాచిపెట్టి గోవుల మృతికి కారణమైన వాళ్లను కాపాడి టీటీడీ అధికారుల మన్ననలతో సిఫార్సు లేఖలు ఎక్కువ పొంది అమ్ముకోవచ్చన్న దురాలోచనతో భానుప్రకాశ్‌రెడ్డి ఇలా చేస్తున్నాడని ఆరోపించారు. సమావేశంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ మాజీ చైర్మెన్ కట్టా గోపీయాదవ్, మాజీ సభ్యుడు వెంకటేష్‌రాయల్ పాల్గొన్నారు.

నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ, ముస్లిం నేతలు

తిరుపతి కల్చరల్: ఎన్‌డీఏ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ముస్లింల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పథకం ప్రకారం అర్ధరాత్రి రెండు గంటల తర్వాత సవరణ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ముస్లిం మత పెద్ద షఫీ అహ్మద్ ఖాద్రి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అన్ని రకాలుగా మైనారిటీలను దెబ్బతీసే కుట్రతో పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్ నేతలు, ముస్లిం సంఘాల నేతలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కష్టాలు తీరవా?





తిరుపతి బస్టాండ్‌లో రాత్రి సమయంలో పదేపదే ట్రాఫిక్ సమస్య చోటు చేసుకుంటోంది. దీంతో బస్టాండ్‌లో నుంచి బస్సు బయటకు రావడానికి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతోంది. ఈ క్రమంలో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అయితే ఆర్టీసీ అధికారులు మాత్రం సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. పలువురు డ్రైవర్లు రాత్రి సమయంలో అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అందువల్లే సమస్యలు వస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈ అంశంపై స్పందించాల్సి ఉందని పలువురు ప్రయాణికులు అభిప్రాయ పడుతున్నారు. - తిరుపతి అర్బన్

14న ముస్లిం మహాసభ



మాట్లాడుతున్న ఖాదర్‌బాషా

తిరుపతి కల్చరల్: వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఈనెల 14న నెల్లూరులో జరిగే ముస్లిం మహాసభకు పెద్దఎత్తున ముస్లింలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏపీ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు వి.ఖాదర్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం షాదిమహల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ ముస్లిం నేతలతో కలిసి మాట్లాడారు. చంద్రబాబు ముస్లింల వ్యతిరేకి అని ఆరోపించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం జోనల్ అధ్యక్షుడు సయ్యద్ షఫీ మహ్మద్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

నిరసన రేపు

తిరుపతి కల్చరల్: రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం సాగిస్తున్న దాడి, పాఠశాలల రద్దును వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు నిరసన చేపట్టనున్నట్టు ప్రజా సంఘాల నేతలు కందారపు మురళి, నాగరాజు, సాయిలక్ష్మి, మాధవ్ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

టీటీడీ విద్యాసంస్థల విద్యార్థుల ప్రభంజనం

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ సి.ప్రకాష్ బాబు తెలిపారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో కె.వెంకటచరణ్ 977, యు.పవన్‌కుమార్ 972, వి.నందకిశోర్ 951, బి.శ్రీను 945, సీఈసీలో టి.జస్వంత్ 969, ఎంఈసీలో ఎస్.శ్యామ్ 964, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.లక్ష్మీచరణ్ 461, ఎస్.యోగేశ్వర 460, పి.మహేష్ 456, ఎంఈసీలో ఎన్.వరుణ్‌సందేశ్ 478, జి.గౌతమ్ 473, బైపీసీలో ఎం.కార్తిక్, ఎస్.దుర్గాప్రసాద్ 429 మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎస్పీడబ్ల్యూజేసీలో 93 శాతం ఉత్తీర్ణత

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు 93 శాతం ఉత్తీర్ణత సాధించి విజయదుందుభి మోగించారు. ఎంపీసీ విద్యార్థిని పి.వంశిక 982మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఎస్.దివ్య 432, బి.అనిత 431, ఎ.చాందిని, వై.లావణ్య 427, యు.నవ్య 425, ఎంపీసీలో మృదుల, ఎస్.లావణ్య 461, ఎంఈసీలో జి.స్రవంతి 485, హెచ్ఈసీలో ఆర్.చందన 486, వి.ప్రణీత్ 483, కెఆర్ పూజ 482 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సి.లక్ష్మీప్రసన్న 980, ఎం.గీతాంజలి 977, బైపీసీలో పి.శిరీష 980, ఎస్.శిరీష 976, ఎ.నవ్య 975, జి.మానస 977, కె.కావ్య 969, ఎస్.శ్రీలక్ష్మి 969, ఎం.గాయత్రి, ఎం.గంగోత్రి 966మార్కులు సాధించారు.



పద్మావతి మహిళా కళాశాల విద్యార్థినులతో ప్రిన్సిపల్

పాఠశాల : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ బేబీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో జె.వెన్నెల 978 మార్కులు, బైపీసీలో ఎం.బేబి 963, సీఈసీలో ఎ.నవ్య 892, బీఅండ్ఆర్ఎం గ్రూపులో కె.పురందేశ్వరి 884 మార్కులు, సీఎస్ఈ గ్రూపులో జాహ్నవి 963 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన ప్రతీ విద్యార్థిని ప్రిన్సిపల్ అభినందించారు.



జె.వెన్నెల(ఎంపీసీ), ఎం.బేబి(బైపీసీ), ఎ.నవ్య(సీఈసీ)

బాలుర జూనియర్ కళాశాలలో..

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జి.హరీష్ కార్తిక్ 1000 మార్కులకు 926, ఓఏలో ఎ.పునీత్ 862 మార్కులు, ఎంఎల్‌టీలో పి.ఇమ్మాన్యుల్ 854 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో కార్పొరేట్ల హవా

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని పలు కార్పొరేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు హవా చాటుకున్నారు. విద్యార్థులు పోటాపోటీగా మార్కులు సాధించారు.

బీవీకే విద్యార్థుల ప్రతిభ



బి.తేజస్వి (989) జి.అరుణ్‌కుమార్ రెడ్డి (987) సి.కీర్తన్‌రెడ్డి (987)

తిరుపతి డాక్టర్స్ మెడికల్ అకాడమీ, అమరావతి ఐఐటీ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారు. జూనియర్ బైపీసీలో ఎం.మోక్షశ్రీ 435, ఎం.అస్గర్ అహ్మద్, బి.బిందుప్రియ, కేఆర్.మోక్షిత, వీ.లేఖ్యారెడ్డి 433 మార్కులు, జూనియర్ ఎంపీసీలో డి.హనీష్, ఆర్.ప్రియదర్శిని, టి.భషితయాదవ్ 463 మార్కులు, సీనియర్ ఇంటర్‌లో బండి తేజస్వి 989, బి.అరుణ్ కుమార్‌రెడ్డి, సి.కీర్తన్‌రెడ్డి, ఎం.సాయినిఖిత, ఎస్.నందిని 987, వై.అనూష 986 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి అభినందించారు.

అశ్వమేధ విజయభేరి..



ఉత్తమ ఫలితాలు సాధించిన అశ్వమేధ విద్యార్థులు

తిరుపతి అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారని ఆ కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇఫ్రత్, టీఎం.గోవర్ధన్ తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంలో టీసీ దీపిక 434, డి.వర్ష, ఎస్.భార్గవి 433, ఈ.భవ్యశ్రీ, కె.డిల్లీరాణి 432, బి.ధాన్యశ్రీ 431, జీ.వైష్ణవి, జె.లిఖిత, ఎం.పూజిత 430మార్కులు, జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎం.గ్రీష్మ 464, టి.గ్రేష్మ, ఎ.ఉషశ్రీ, బి.హాసిని 463, కె.భానుప్రకాష్ 462, కె.నాగకౌషిక 460మార్కులు సాధించారు. అలాగే సీనియర్ బైపీసీలో డి.వినీత 986, ఏజీవీ వైష్ణవి 983, బి.డోన 981, ఎ.సారిక 980 మార్కులు, సీనియర్ ఎంపీసీలో వి.మోక్షిత 988, డి.శ్రీవైష్ణవి 986, పి.నిఖిల్ 985, వై.మోహిత్‌రెడ్డి, జి.వెంకట్‌రెడ్డి 984, వి.నిషితారెడ్డి 983, కె.యశశ్రీ 980మార్కులు సాధించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులను వారు అభినందించారు.

ఎస్ఆర్ విద్యాసంస్థల జయభేరి..



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఆర్ విద్యాసంస్థ అధ్యాపకులు

తిరుపతి ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో ఎస్.మనోజ్ఞ 989 మార్కులు, సి.శ్రీహర్షవర్ధన్, జి.పవన్‌కల్యాణ్ 985, వి.రూపశ్రీ 984, పి.వెంకటప్రసాద్ 981మార్కులు, అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎ.యుగంధర్ 464, సి.భానుప్రకాష్‌రెడ్డి, ఆదర్శ కుమార్ 463, జి.గూగుడువల్లి 462, కె.రాకేష్, బంగారం 461 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జ్ రమేష్, అకడమిక్ డీన్ అశోక్‌రెడ్డి, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్, సురేష్ అభినందించారు.

ఏటీఎస్ కళాశాల ప్రతిభ

తిరుపతి ఏటీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో జె.భువనేశ్వరి 458, ఎం.జీవన 445, ఎంఈసీలో ఆర్.శ్రీహరి 482, ఎం.రేబా 457, సీఈసీ విభాగంలో సి.శివ 431 మార్కులు, సీనియర్ ఎంపీసీలో ఎస్.సాయికృష్ణ 962, చాందిని 431, ఎంఈసీలో ఎస్.రూప 957, సీఈసీలో కె.హాసిని 937 మార్కులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ ఏపీ మోహన్‌కృష్ణ, ప్రిన్సిపల్ నరేంద్రకుమార్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏటీఎస్ కరస్పాండెంట్

విశ్వసాయి విజయం..



విద్యార్థులతో విశ్వసాయి కాలేజీ ప్రిన్సిపల్, అధ్యాపకులు

విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ జితేంద్ర తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఎం.మహమ్మద్ ఉమామమా 974, డి.సంజన్ 968, ఎన్.చేతన 967, ఎం.శ్రీలక్ష్మి 962 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎం.గ్రీష్మారెడ్డి 988, ఎన్.హర్షవర్ధన్ 984, వి.నవీన 981, పి.బేబిషాలిని 979, ఎ.గోవర్ధన్‌రెడ్డి, కె.ఫసీయుద్దీన్ 975, అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో టి.లిఖిత, జె.హర్షసాయి 465, పి.జీవిత 462, ఎ.గోపికృష్ణ, ఎస్‌కె.షాహిర్, పీవీ చందన 461, జి.పార్థసారథి 460, జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ప్రణతి 434, టి.ఊహ 432, యు.జ్యోష్ణ 423, పి.మేధశ్రీ 421మార్కులు సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఆయన అభినందించారు.

మెరిటాస్ అకాడమీ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న మెరిటాస్ అకాడమీ ప్రతినిధులు

తిరుపతి మెరిటాస్ అకాడమీ విద్యార్థులు ఇంటర్లో ప్రతిభ చూపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో కె.వర్షిత 463, కె.లిఖిత 462, ఎస్.తమన్నా, కె.సంజయ్ ప్రీతం 461మార్కులు, అలాగే జూనియర్ బైపీసీ విభాగంలో డి.శ్రీరామ్ 432, కె.సంజన 430మార్కులు సాధించినట్లు ఆ అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శశికళ, ఉపాధ్యక్షురాలు చంద్రిక తెలిపారు.

నారాయణ మార్కుల పంట

తిరుపతి నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటినట్లు విద్యాసంస్థ డీజీఎం జె.కొండలరావు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.మహిత్, జతిన్ భరద్వాజ్, విజ్ఞారెడ్డి, ఆచారి సిద్దు జవహర్, జి.నివేదిత, సి.మనోజ్ 470మార్కులకు 466 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీ ఫలితాల్లో 440మార్కులకు పాటూరి అక్షయ 436మార్కులు సాధించారన్నారు. అలాగే సీనియర్ ఇంటర్ విభాగంలో కె.షణ్ముఖప్రియ 991మార్కులు సాధించిందని, వీరితో పాటు మరింత మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

సీకాం ప్రతిభ



ఈ.జాహ్నవి(సీకాం), ఎం.నేహ(సీకాం)

సీకాం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ టి.సురేంద్రనాథరెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఈ.జాహ్నవి 487, పి.లక్ష్మి 478, వి.సౌమ్య 461, డి.ఇందురేఖ 459, కె.కనిష్క 458, బి.వెంకట శశాంక్ 444, ఆర్.హేమచరణ్ 420 మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్‌లో ఎం.నేహ 949, టి.వర్ష 942, ఎ.వైష్ణవి 936, ఎన్.విజయ్‌కుమార్ 933, ఎస్.సుహానా సిమ్రాన్ 932, సి.దినేష్ 929, ఎ.సుప్రజ 925మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ఎమరాల్డ్స్ విజయకేతనం



వి.మురళీధరన్, కె.కిరణ్‌కుమార్, ఎం.పూజిత

తిరుపతి ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో విజయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీ విభాగంలో వి.మురళీధరన్ 973, బి.నిరంజన్‌రెడ్డి, ఎం.బాలాజీలు 972, బి.వాసు 971, సీనియర్ సీఈసీ విభాగంలో కె.సంజయ్‌ఆచారి 949, ఆర్.గణేష్ 948, పి.పూర్ణేష్ 942, సీనియర్ ఎంపీసీ విభాగంలో కె.కిరణ్‌కుమార్ 971, టి.త్రికాంత్ 968, డి.పూర్ణేష్ 962, జూనియర్ ఎంఈసీలో ఎం.పూజిత 489, దేవేష్‌రాయల్ 486, పి.కావ్య 485, జూనియర్ సీఈసీలో పి.తస్లీమ్ 476, పి.తనుశ్రీ 475, సీహెచ్.సుదేవి 472, జూనియర్ ఎంపీసీలో టీఎం.మహమ్మద్ 448, ఎం.పవన్‌సాయి 424 మార్కులు సాధించినట్లు వారు పేర్కొన్నారు.

శశి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో శశి కాలేజీ సీఈఓ

తిరుపతిలోని శశి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎం.మిథున్ 988, ఆర్.జితేందర్‌రెడ్డి, కె.కోమల్ 987, సీనియర్ బైపీసీ విభాగంలో బి.ఆయేష 986, జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎం.హేమానంద్ 464, కె.నందకిశోర్‌రెడ్డి, ఆర్.దేవకీర్తన్‌రెడ్డి 463, ఎ.దినేష్‌కార్తిక్ 461, జి.చెంచురెడ్డి 460, జూనియర్ బైపీసీ విభాగంలో బి.జాహ్నవి 426మార్కులు సాధించారు. వీరిని ఆ కళాశాల సీఈఓ ఎన్‌వీజి.ప్రసాద్, డీన్ డాక్టర్ ఎన్.హరినాథ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కె.రామారావ్ అభినందించారు.

ఎస్‌డీహెచ్‌ఆర్ ప్రతిభ



ఎ.యువశ్రీ.(ఎస్‌డీహెచ్‌ఆర్), ఎన్.హర్షిత

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎ.యువశ్రీ 960, బైపీసీలో పి.హర్షిత 950, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎం.ప్రణతి 446, సీఈసీలో ఎన్.హర్షిత 460మార్కులు సాధించినట్లు కళాశాల అధినేత డీపీఎస్.చక్రవర్తి రెడ్డి తెలిపారు.

మాటల్లోనే హిందుత్వం.. ఆచరణలో నిర్లక్ష్యం..



చెప్పులు, షూలతోనే ఆంజనేయస్వామి రథాన్ని లాగుతున్న బీజేపీ నేతలు

తిరుమల: హిందుత్వం.. సంస్కృతి, సంప్రదాయాలు, ఆలయాల పరిరక్షణలో తామే అంతా చేస్తున్నామని చెప్పుకునే బీజేపీ నాయకులకు దేవుడి రథం ఎలా లాగాలో తెలియదా అని ప్రజలు విమర్శిస్తున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా తిరుపతిలోని ఎంఆర్ పల్లి కూడలి వద్ద సాయంత్రం 4 గంటలకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌తో పాటు టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి తనయుడు, బీజేపీ నేతలు, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. అయితే రథాన్ని లాగేటప్పుడు కనీసం కాళ్లకున్న పాదరక్షలు, షూలు తీసివేయలేదు. అందరికీ సనాతన ధర్మంపై నీతులు చెప్పే బీజేపీ నాయకులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం బాధాకరమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న కార్పొరేషన్ కమిషనర్ మౌర్య

తిరుపతి అర్బన్: అన్ని ఉద్యోగాల్లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాలని తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, తుడా వైస్ చైర్మన్ నారపురెడ్డి మౌర్య వెల్లడించారు. తిరుపతి బైరాగిపట్టెడలోని చాప్టర్ కౌన్సిల్ ఆఫీస్‌లో శనివారం నిర్వహించిన వార్షిక సమావేశంలో కొత్త బేరర్‌ను ఎంపిక చేశారు. సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్(ఐడబ్ల్యూఎన్) ఏపీ చాప్టర్ 2025-26కి సంబంధించి అవెరా ఏఐ మొబిలిటీ సహా వ్యవస్థాపకురాలు చాందిని చందన్‌ను చైర్ ఉమన్‌గా, డాక్టర్ ఉషా పంతులను వైస్ చైర్ ఉమన్‌గా ఎంపిక చేశారు. ఆ మేరకు 2025-26కి వారు బాధ్యతలు స్వీకరించారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అండ్ ఫ్లూయెంట్‌గ్రిడ్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ మురళీకృష్ణ, ప్రస్తుత సీఐఐ ఐడబ్ల్యూఎన్ ఆంధ్రప్రదేశ్ చైర్ ఉమన్ అండ్ అమరా హాస్పటల్ ఎండీ డాక్టర్ రమాదేవి విప్లవాత్మక ఆవిష్కరణలపై అధ్యయన అంశాలను తెలియజేశారు.

సంస్కృత జ్ఞానాన్ని భావితరానికి అందించాలి





మాట్లాడుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,

తిరుపతి సిటీ: సంస్కృత గ్రంథాలను ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేసి జ్ఞానాన్ని భావితరానికి అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు సూచించారు. జాతీయ సంస్కృత వర్సిటీలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన చక్రవాత హాస్టల్ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత భాషలో ఎన్నో గొప్ప గ్రంథాలు నిక్షిప్తమై ఉన్నాయని, అందులోని జ్ఞానం నేడు మానవజాతి జీవిస్తున్న విధానానికి మార్గదర్శనమన్నారు. సంస్కృత భాషలోని జ్ఞానాన్ని ప్రజలకు తెలియపరిచేందుకు కృషి చేస్తే ఉత్తమ నాగరికులుగా జీవించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం హాస్టల్ ఆఫీస్‌ని పరిశీలించి, అక్కడ ప్రదర్శించిన సాంస్క్రిట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటనారాయణ రావు, ఫైనాన్స్ ఆఫీసర్ రాధా గోవింద త్రిపాఠి, డీన్లు ప్రొఫెసర్ ఎస్ దక్షిణామూర్తి శర్మ, రజనీకాంత్‌శుక్లా, ప్రొఫెసర్ రంగనాథన్, పీఆర్‌ఓ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఏపీఆర్‌ఓ డాక్టర్ కనపాల కుమార్, కోఆర్డినేటర్ చందూలాల్ పాల్గొన్నారు.

ధనుంజయ నాయుడు కుటుంబానికి పరామర్శ

తిరుపతి కల్చరల్: ఇటీవల మృతి చెందిన బీజేపీ సీనియర్ నేత గాలి ధనుంజయ నాయుడు కుటుంబ సభ్యులను భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు శనివారం పరామర్శించారు. గాలి ధనంజయ నాయుడు మృతి పట్ల తన సంతాపాన్ని ప్రకటించడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి ధనుంజయ నాయుడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఈ సందర్భంగా గాలి ధనంజయ నాయుడు భార్య రాజేశ్వరి, కుమారుడు భరత్ కుమార్, కుమార్తె గాలి పుష్పలతను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు.

ఘనంగా పౌర్ణమి గరుడసేవ



గరుడ వాహన సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

తిరుపతి రూరల్: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఆలయంలో ప్రతి నెలా వచ్చే పౌర్ణమి రోజున తిరుమల తరహాలో గరుడసేవ నిర్వహిస్తారు. ఆ మేరకు శనివారం రాత్రి పౌర్ణమి గడియల్లో కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు మలయప్ప స్వామి అలంకరణలో గరుడునిపై కొలువుదీరి భక్తులకు అభయ ప్రదానం చేశారు. పౌర్ణమి గరుడ సేవ తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తుమ్మలగుంటకు తరలివచ్చారు. ఆలయం వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గరుడ వాహనసేవలో పాల్గొన్నారు.

మహిళా పోలీసులపై ఫిర్యాదు

తిరుపతి సిటీ: ఎస్వీయూలో మహిళా శక్తి టీమ్ పోలీసులు అమ్మాయిలతో దురుసుగా ప్రవర్తించడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్‌రవి, గర్ల్స్ స్టేట్ కమిటీ మెంబర్ హరిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఎస్వీయూ పోలీస్ స్టేషన్ సీఐని కలసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్వీయూలో తరచూ వర్సిటీలో సంచరిస్తున్న మహిళా పోలీసులు విద్యార్థినులరె అసభ్యంగా మాట్లాడడం.. వస్త్రధారణపై ప్రశ్నిస్తూ, మానసికంగా వేధించడంపై మండిపడ్డారు. శనివారం వర్సిటీ హాస్టల్ ఆవరణలో ఉన్న ఎస్ఎఫ్ఐ మహిళా లీడర్‌తో వారు ప్రవర్తించిన తీరు అసహ్యంగా ఉండడంతో సీఐని కలసి ఫిర్యాదు చేశామన్నారు. విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషించిన మహిళా పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే విద్యార్థినులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్వీయూ మహిళా హాస్టల్ విద్యార్థినులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఆధ్వర్యంలో డీబీఆర్ రోడ్డులోని యాలమూరి పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జలకన్యల వినోదాల ఎగ్జిబిషన్‌ను శనివారం రాత్రి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజలకు చక్కటి వినోదాన్ని అందించే అద్భుత రీతిలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ మునుపెప్పుడూ లేని విధంగా 300 అడుగుల మెయిన్ గేట్‌తో పాటు దేశ విదేశాల నుంచి తెప్పించిన విదేశీయులచే మనస్సును, ఉత్సాహపరిచే రీతిలో జలకన్యుడు, జలకన్యల విన్యాసాలతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ రిటైర్డ్ డెప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, కూటమి నేతలు పాల్గొన్నారు.